Tit-Bits of Animal life.

V20. No.4. October 1922

KZ m 211, N01TB
N22.20.4
197953

411

Vol. XX] October, 1922 [No. 4

HR.94/23

Society for the Prevention of Cruelty to Animals, Madras

23 APR 192

ENGLISH & TELUGU.

# TIT-BITS OF ANIMAL LIFE

జంతు వర్తమాన సారము.

*Copies can be had on application to the Honorary Secretary, S P.C.A., Vepery, Madras.*

Annual Subscription, Half a Rupee, payable in advance.



EDITED BY

RAI SAHEB G. VENKATARANGA RAO, M.A.,

*Member of the S.P.C.A.*

చెన్నపురి: జీ. హిం. ని. సంఘపు మెంబరైన

రాయ్‌సాహేబు జీ. వెంకటరంగరావు, ఎం.ఏ., గారివలన రచియింపబడియె.

PUBLISHED QUARTERLY.

23 APR 1923

A QUARTERLY JOURNAL—Vol. XX. No. 4

1922

OCTOBER—అక్టోబరు నెల

## CONTENTS

*English.*

| | PAGES |
|---|---|
| Cruelty to Animals ... ... ... | 25 |
| Man's Faithful Friend ... ... | 26 |
| S.P.C.A. Magic Lantern Lectures at Trichinopoly ... ... ... ... | 27 |
| S.P.C.A. Agent is a Public Servant ... | ,, |
| The Madras S.P.C.A. Prize Essay Competition for 1922 ... ... ... | ,, |
| Change in the Editorship of this Journal ... ... ... ... | ,, |

## విషయసూచిక

తెనుగు.

| | పుటలు |
|---|---|
| జంతుహింస ... ... ... | 28 |
| పశురక్షణము పరమపుణ్యము ... ... | 30 |
| పత్రికాసంపాదకులు మారుట ... | ,, |
| వ్యాసబహుమాన పరీక్షలు ... ... | 31 |
| జీవహింస నివారణ సంఘోపన్యాసములు ... | ,, |
| పశువులను విడిపించినందుకుగాను అపరాధము విధింపబడుట ... ... ... | 32 |



# TIT-BITS OF ANIMAL LIFE.

A QUARTERLY ADVOCATE OF HUMANITY FOR SCHOOLS AND FAMILIES.

# జంతు వర్తమాన సారము.

పాఠశాలలోను ఇండ్లలో నుపయుక్తమగు మూడు నెలల కొకమాఱు ప్రచురింపబడు

జీవకారుణ్య విషయముల పత్రిక.

సంపుటము XX.] OCTOBER 1922-సం॥ అక్టోబరు నెల. [సంచిక 4.


23 APR 1923

## Cruelty to Animals

So far as we know India was the first country to recognize the duty of kindness to animals. It is recorded that Asoka established hospitals for animals as well as for human beings at a time when even the latter were almost entirely unknown outside India. But to-day it is Burmah, not India, which is famous for humane treatment of animals, and all who make the journey from Madras to Rangoon can see a very great difference between the sleek oxen and lively, active ponies of the Burmese, all beautifully cared for, and the working animals of Madras.

The humane man is kind to his ox or horse for the beast's sake. But there are also other reasons why he should. It is bad business to over-drive, or under-feed, or ill-treat an animal. The better he is treated, the more work he will do in the course of his life, and the more profitable he will be to his owner. Cruelty is a debased instinct; it is a sort of disease of the character, and the more it is indulged in, the more a man deteriorates; the man who is cruel to animals is not likely to be kind to children, even to his own; and children treated unkindly tend to grow up callous and cruel, so that the evil goes on growing from one generation to another. Also children who see *men and women ill-treating animals are apt* to imitate the bad example.

Cruelty to animals debases the national character, humanity exalts it.

For these reasons, it is the common concern of all citizens that cruelty should be prevented and punished; and humanity should be encouraged.

For forty-one years the Madras Society for the Prevention of Cruelty to Animals has been at work along various channels. It employs agents to secure evidence and initiate prosecutions where cruelty takes place; it maintains, like Asoka, a Pinjrapole where aged animals past work are kept and fed free of charge to their owners, and, in conjunction with the Veterinary Department, a Hospital and Dog's Home, where curative treatment is given to sick animals. It has its annual show at which prizes are given for the best kept animals.

Nevertheless many forms of cruelty to animals are all too common in South India, some being specially prevalent in the country, some in the towns.

The commonest of all is ill-treatment of working oxen and horses. This may take the form of over-driving, or underfeeding, or working the animal when in an unfit state, with sores or tumours, or with too heavy a load. A very cruel practice, which is very common is twisting the tails of bullocks, which gives them great pain; and a very large proportion of the working bullocks have dislocated joints in their tails. Another cruel practice is to goad the animal with a pointed stick. Where the skin is broken, poisonous and irritating dust will probably set up a sore.

There is an unfortunate superstition that burning patterns in the hides of oxen keeps off disease. There is no basis in fact for this belief, and the branding, besides giving the animal unnecessary pain, also diminishes the value of the hide when tanned.

Horrible torture is inflicted on young cattle by the practice of mulling. This consists of pounding the testicles between two stones, and as a result the animal is so prostrate with pain as to be incapable of working for some days subsequently. This

operation is unknown in Europe and America, and therefore cannot be necessary. On this point owners should read the Agricultural Department leaflet 'Castration and Mulling'.

Much unnecessary suffering is caused to animals during transit by sea, and in slaughter-houses; and with regard to these matters the Madras Society has been specially active.

Another cruel practice is carrying fowls and ducks alive to or from market by their legs with their heads hanging down. In fact the evidences of cruelty that one sees on all sides when walking in Madras are very saddening, and it is even worse to take a drive in a hired bandy, because almost always the horse is under-fed, and over-tired, and the driver has so little idea of his duties beyond continually beating the animal and tugging at the bit.

The remedy must lie with public opinion. The Society should have more public support, both moral and financial. We ought, much more than we do, to take the initiative in our own hands, and at least remonstrate when we see instances of cruelty. The duty of humanity should be taught more effectively in the schools; and in every way we should show our resolution to wipe away this unworthy stain on the land of Asoka.—*From the Publicity Bureau, Madras.*

### Man's Faithful Friend

In all countries the dog is the commonest of household pets. He is the chosen companion of all classes of people, and Cuvier gives him the distinction of being the only animal that has followed man over the whole earth. Dogs give faithful and valuable service in return for the protection they receive from their masters. In cold northern countries where there are no horses or oxen, dogs are used to draw sledges and hunt wolves; on sheep-farms they defend the flocks, guide them from the pastures to the sheepfold and keep them together if night or storm overtakes them. The dog is the farmer's best friend; he guards his poultry yard from foxes, native cats, and other vermin; he protects his garden and his house from thieves; he drives his cattle afield and brings them home. Innumerable are the stories which tell of life and property saved by the timely warning given by the house dog. It is not too much to say that in many cases profitable farming would be impossible without the aid and protection afforded by a faithful and intelligent dog.

If we see a dog shrink and cower at his master's approach instead of bounding to meet him with undisguised delight, are we not apt to judge of the man's character by this fact and suspect that, in spite of any profession he may make to the contrary, he is at heart cruel and selfish? Dr. Norman Macleod said once, 'I would give nothing for that man's religion whose cat and dog are not the better for it,' a sentiment that we can most heartily endorse. Most people profess to love a dog, yet there is plenty of cruelty to them because of ignorance as to their commonest wants. Ignorance overfeeds them, carelessness starves them, wilfulness flogs, stones, terrifies, kicks, and teases them, but through it all the dog never loses the character that man has given him; he is, and ever will be known as 'the faithful dog.'

Let us consider for a moment the best way of showing that kindness which is his due. The first thing a dog needs is a master whom he can love, trust, and defend; who will give him a home and food, and to whom obedience will be a pleasure. Can you call it a home, if, contrary to all the instincts that nature has given him, he is kept ever chained up, with scarce room to turn freely about in? *Dogs need exercise every day, and cannot be well or happy without it.* What misery it must be for an active dog to be fastened by a chain, often a short one, in all kinds of weather, hot or cold, wet or dry. What wonder that our ears are so often pained by the constant pleading bark or whining of some unhappy chained dog. People ought to realize that they have no right to keep their dogs chained so that they may annoy their neighbours in this way and thus become a nuisance. A savage dog that cannot be trusted to run loose had better be humanely disposed of than be kept to suffer.

There is always danger, especially in hot weather, that a dog when tied will suffer from neglect. People who are not too ignorant to know that he requires food and clean water are often too careless to give it to him—the water especially—and the constant thirst which comes from barking and fretting is so great that these

KZm 211, NOITE
N22.2014
197953



careless folks would be well-nigh crazy if they had to suffer it themselves. There are reasons which any veterinary surgeon could explain, that make it *essential to the health of a dog to have his liberty for several hours daily.*

*The best way to keep a dog that needs restraint* is to put him in a yard with a high fence. If you would have your dog healthy, give him a clean bed, give him enough food, and to some too kind people we would add the needful warning, do not over-feed them.—*From pamphlet published by the Victorian Society for the Protection of Animals, Melbourne, Australia.*

### S.P.C.A. Magic Lantern Lectures at Trichinopoly

In October last Mr. N. C. Rangaswami Aiyangar, Superintendent of the Society, proceeded to Trichinopoly at the request of the Committee of the S.P.C.A. of that place and delivered five lectures on 'Kindness to Animals' in different schools and public places in the town. These lectures were of great educative value and highly appreciated by one and all. The following incidents show what influence they have had on some of the young men who attended them. At the close of the lecture at St. John's Vestry School, presided over Mr. P. Macqueen, I.C.S., Collector and District Magistrate of Trichinopoly, one of the Anglo-Indian boys seems to have handed a catapult which was long used by him to the lecturer saying that he was much moved by his lecture that he would no longer use such an instrument of torture. Some of the other boys of the school, after hearing the lecture, volunteered their services to the lecturer and, without minding darkness and distance, carried his magic lantern and other articles from the school to the place where he was halting, thereby showing their enthusiasm.

We are glad that the Trichinopoly S.P.C.A., under its energetic and enthusiastic President, Captain Reginald Wigfall, and Secretary, Mr. R. Srinivasa Iyengar, is doing excellent work and trust other Societies in the presidency will follow its example.

### S.P.C.A. Agent is a Public Servant

It was decided in a recent case by the High Court of Madras on a revision petition against the judgment of the Second Presidency Magistrate, Georgetown, that agents of the S. P. C. A., having been appointed as police officers in respect of offences under Section 53 of the Madras City Police Act and being therefore empowered to arrest offenders under that section, are public servants within the meaning of Section 21 (8), Penal Code, and that if they take any illegal gratification in the discharge of their duties, they are guilty under Section 161 of the Indian Penal Code.

### The Madras S.P.C.A. Prize Essay Competition for 1922

The subjects for this year's Prize Essay Competition are—

(1) For College Students, '**Suggestions to promote Kindness to Animals among the younger generation.**'

(2) For High School Students, "**Animals' love and care for their offspring.**" One gold medal will be awarded for the best English essay written by a student (boy or girl) of any College in the Presidency including Mysore, on the subject prescribed above for College students; and one gold medal and one silver medal for the best English and the best Vernacular essay respectively by a student (boy or girl) of any school in the Presidency, including Mysore on the subject prescribed above for School Students. The essays ought to be sent so as to reach the Honorary Secretary on or before February 1, 1923.

The rules of the competition may be had on application to the Honorary Secretary.

The Committee appeals once again to the heads of schools and colleges in this Presidency to induce their students to enter into the essay competition in larger numbers than before, as reading, thinking and writing on subjects such as those prescribed for the present competition will awaken in the minds of young men love and sympathy for the animal world and make them co-operate in the humane work of the Society.

### Change in the Editorship of this Journal

Owing to pressure of official duties, M.R.Ry. K. Chengalvaraya Aiyar Avl., B.A., B.L., has resigned the editorship of this journal and the Committee has appointed M.R.Ry. Rai Saheb G. Venkataranga Rao, M.A., as editor in his place. The Committee has placed on record its appreciation of the able manner in which Mr. Chengalvaraya Aiyar has conducted the journal during the past three years.

## జంతుహింస.

చెన్నపట్టణము పబ్లిసిటీ బ్యూరోవారు ప్రకటించినది.

జంతువులయెడల దయగలిగి ఉండడము ధర్మమని అంగీకరించిన దేశములలో మనకు తెలిసినంతమట్టుకు మన ఇండియాదేశమే మొదటిది. ఇతరదేశాలలో మనుష్యులకైనా వైద్యశాలలు పెట్టుదామన్న ఉద్దేశము లేనికాలములో, అశోకచక్రవర్తి మనుష్యులకోసమే కాక జంతువులకోసముకూడా వైద్యశాలలు స్థాపించినట్లు చరిత్రలో ఉన్నది. అయితే, ఇప్పుడు భూతదయకు ప్రసిద్ధికెక్కిన దేశము బర్మాగాని ఇండియాకాదు. చెన్నపట్టణపు బక్కగొడ్లకున్నూ, బర్మాదేశపు బలిసిన యెడ్లకున్నూ చురుకైన కంచరగుఱ్ఱములకున్నూ ఎంత తారతమ్యము ఉన్నదో చెన్నపట్టణమునుండి రంగూను వెళ్లేవాళ్లకు తెలుస్తుంది. బర్మాలో పశువులయెడల చాలా శ్రద్ధకలిగి ఉంటారు.

సహజముగా దయగలవాడు, తన యెద్దునైతే నేమి, గుఱ్ఱాన్ని అయితే నేమి దాని క్షేమము మాత్రమేకోరి దాన్ని ప్రేమిస్తాడు. ఇంతేకాక, వాటిని ప్రేమించడానికి వేరే కారణము లేకపోలేదు. వాటిచేత అమితముగా పనిచేయించినా, చాలినంత మేత వాటికి పెట్టకపోయినా, వాటి సంరక్షణలో ఏది లోపము అయినా, వాడే నష్టము పొందుతాడు. పశువుకు, ఎంత బాగా సంరక్షణచేస్తే, అది బ్రతికినన్నాళ్లు, అంత ఎక్కువగా పనిచేస్తుంది; అంత లాభకరముగా యజమానునికిఉంటుంది. క్రూరత్వమనేది ఒక దుస్స్వభావము, శీలమును చెడగొట్టే రోగమువంటిది. క్రూరస్వభావము ఎక్కువ అవుతూ ఉన్న కొలది, శీలము మరింత చెడిపోతూ ఉంటుంది. జంతువులయెడల క్రూరముగా ఉండేవాడు, పైవాళ్లపిల్లల మాటకేమి, తన పిల్లలయెడల అయినా దయగా ఉండడు. తల్లిదండ్రుల అనురాగము ఎట్టిదో యెరుగక పెరిగిన పిల్లలు సాధారణముగా మొండితేరిపోయి, కనికరమేమీ లేకుండా, క్రూరస్వభావము కలవాళ్లవుతారు. ఈ కీడు తరతరానికీ పెరుగుతూనే ఉంటుంది. పెద్దవాళ్లు జీవహింస చేయడము చూచి, పిల్లలుకూడా ఆలాగే చేస్తారు. ఏ దేశస్థుల స్వభావాన్ని అయినా నీచమయినదాన్నిగా చేస్తుంది జీవహింస; ఉదారమయిన దాన్నిగా చేస్తుంది భూతదయ.

గనుక; క్రూరకృత్యాలు జరగకుండా ఆపుదలచేయడము, జరిగినప్పుడు అవి చేసినవాళ్లను శిక్షించడమున్నూ, భూతదయకలిగి ఉండేటట్టు హెచ్చరికచేయడమున్నూ పౌరులందరికిన్ని విహితమయిన కార్యము.

చెన్నపట్టణములో జీవహింస నివారించడానికి ఒక సంఘము ఏర్పడ్డది. 41 సంవత్సరములనుండి ఆ సంఘమువారు అనేకవిధములుగా పాటుపడుతూ ఉన్నారు. జంతుహింస జరిగినప్పుడు పోగట్టా కనుక్కొనుటకున్నూ, క్రూరకృత్యము చేసినవాళ్లను శిక్షించడానికి తగిన ఏర్పాట్లు చేయుటకున్నూ ఈ సంఘమువారు కొంతమందిని నియోగిస్తున్నారు. పని చేయలేని ముసలి పశువులను ధర్మార్థముగా కట్టి మేపడానికిగాను అశోకచక్రవర్తి ఏర్పాటు చేసినట్లు ఈ సంఘమువారుకూడా "పింజ్రాపోల్" (Pinjrapole) అను జంతుసంరక్షకశాలను నిర్మించినారు. రోగముతో బాధపడుతూ ఉన్న జంతువులకు చికిత్సచేసేటందుకు పశువుల వైద్యము తెలిసినవాళ్ల సహాయముతో ఒక వైద్యశాలనున్ను, కుక్కలను సంరక్షించడానికి వేరే ఒక శాలనున్ను, ఈ సంఘమువారు స్థాపించినారు. ఏటేటా జంతుప్రదర్శనము పెట్టి జంతువులను బాగా సంరక్షణచేసినవారికి ఈ సంఘమువారు బహుమానములు ఇస్తున్నారు.



అప్పటికిన్ని దక్షిణ ఇండియాలో పశువులకు అనేకవిధములుగా బాధ కలుగుతూనే ఉన్నది. కొన్ని విధములయిన హింసలు గ్రామాలలోనూ, మరికొన్ని విధములయిన హింసలు పట్టణములలోనున్ను ప్రబలుతూనే ఉన్నవి.

పనిచేస్తూ ఉండే ఎడ్లనున్ను, గుఱ్ఱాలనున్ను బాగా సంరక్షణచేయక హింసించడము సాధారణముగా కనబడుతూ ఉంటుంది. ఒక్కొక్కప్పుడు వాటిచేత అమితముగా పనిచేయిస్తారు; కావలసినంత మేత పెట్టరు; అవి పని చేయడానికి తగిన అవస్థలో లేనప్పుడు, అనగా కురుపులూ, కంతలూ మొదలయినవాటితో బాధపడుతూ ఉన్నప్పుడుకూడా, వాటిచేత పని చేయిస్తారు; మోయడానికి సాధ్యముకాని బరువు వాటిచేత మోయిస్తారు. సాధారణముగా అందరికి ఒక దురభ్యాసము ఉన్నది. అదియేమంటే: ఎడ్లను తోలేటప్పుడు వాటితోకలు నులపడము. ఆలాగున చేయడమువల్ల వాటికి చాలా బాధకలుగుతుంది. పనిచేసే ఎడ్లలో చాలా వాటికి తోకలలో కీళ్లువిరిగి ఉంటవి. ములుకోలకర్రతో పొడిచి తోలడము మరొక దురభ్యాసము. ఆలాగున చేయడమువల్ల వాటి శరీరముమీద గాయము అవుతుంది. విషపురుగులతోకూడి ఉన్న ధూళి ఆ గాయములో ప్రవేశించి కురుపులూ, మాదలూ పుట్టడానికి కారణమవుతుంది

కొన్నికొన్ని గురుతులు చర్మముమీద చురకలు వేస్తే పశువులకు రోగాలురావు అన్న పిచ్చి నమ్మకమొకటి ప్రజలకు కలదు. ఆ నమ్మకము ఉండడానికి తగిన ఆధారము ఏమి కనబడదు. అందువల్ల లాభములేదు సరేగదా, చాలా నష్టమున్నది. జంతువులకా చాలా బాధపెట్టినవాళ్లము అవుతాము; అంతేకాక, చర్మానికా ధర తగ్గిపోతుంది.

పిచ్చలు తీసివేయడములో కోడెలకు ఘోరమయినబాధ కలుగజేస్తారు. రెండు రాళ్ల మధ్యను వాటి పిచ్చలుపెట్టి చిదుకగొట్టుతారు. ఆ బాధచేత కొన్నిరోజులవరకూ ఏపనీచేయలేక అవి పడి ఉంటవి. యూరోపుదేశములోగాని, అమెరికాదేశములోగాని యెవరూ ఈ పనిచేయరు. గనుక అది ఆవశ్యకమయినది కాదు.. ఈ విషయముగురించి పశువులుగలవారు వ్యవసాయపు శాఖవారు "పిచ్చలుతీయడము" గురించి వ్రాసిన కరపత్రము చదువవలసినది.

సముద్రముమీద ప్రయాణముచేయించినప్పుడున్ను, కసాయివాళ్ల శాలలలోనున్ను పశువులకు అనవసరమయిన బాధ ఎక్కువగా కలుగుతూ ఉన్నది. ఈ విషయమై చెన్నపట్టణపు సంఘమువారు చాలా శ్రద్ధగా పనిచేస్తూ ఉన్నారు. బజారునుంచి తెస్తూ ఉన్నప్పుడున్ను, బజారుకు తీసుకొని వెళ్లుతూ ఉన్నప్పుడున్ను, కోళ్లనున్ను, బాతులనున్ను కాళ్లుపట్టుకొని తలక్రిందుగా వ్రేలాడిస్తూ తీసుకొని వెళ్లడము మిక్కిలి క్రూరమయిన దురభ్యాసము.

చెన్నపట్టణమందు వీధులలో నడుస్తూ ఉన్నప్పుడు చుట్టూ ఇటువంటి దుర్నయాలు కనబడుతూ ఉంటే, ఎంతో విచారముగా ఉంటుంది. అద్దెబండీలో కూర్చొని పోవడము అన్నిటికంటే దుఃఖకరముగా ఉంటుంది. ఎందుచేతనంటే, తరుచుగా గుఱ్ఱాలకు చాలినంత దానా పెట్టరు. ఎప్పుడూ అవి అలిసిపోయి ఉంటవి. మోది తోలడము, గుచ్చుకొనేటట్టు కళ్లెము లాగడము తప్ప వేరేపని చేతకాని గుఱ్ఱపువాడు బండీతోలుతాడు.

ప్రజల అభిప్రాయము అనుకూలముగా మారితేనేగాని ఈ దురాచారము నివారణ కాదు. ఈ సంఘమువారు చేస్తూ ఉన్న

పనులు కొనియాడుతూ ప్రజలు ద్రవ్యసహాయము ఎక్కువగా చేయవలెను. జీవహింస నిర్మూలముచేసే పూచీ ఇంకా ఎక్కువగా మనమే నిర్వహించవలసి ఉన్నది. మరేమీ చేయలేకపోయినా, క్రూరకృత్యము చేసినవారిని మందలించడమయినా మనము చేయవలెను. భూతదయకలిగి ఉండడము ధర్మమని బడులలో పిల్లలకు ఇంకా ఎక్కువగా బోధపరచవలెను. అశోకచక్రవర్తి పాలించిన మిన ఇండియా దేశమునకు రాకూడని ఈ కళంకమును తీసివేయడానికి మనమందరమూ దృఢనిశ్చయులమై ఉన్నట్టు అన్నివిధములా కనపరచవలెను.

## పశురక్షణము పరమపుణ్యము.

ప్రతి ప్రాణికిని దన ప్రాణము మిక్కిలి ప్రియముగా నుండును. ప్రాణమును దీయఁగలముగాని ప్రాణము నీయఁజాలము గావున ప్రాణము దీయుటయు, జీవులను హింసించుటయు పరమపాతకము. ఆత్మసంరక్షణార్థము క్రూరమృగముల సంహరించుట ధర్మమగును గాని మన పిల్లలవంటివియును, మనకేవిధమయిన హానిని జేయకుండునవియును, పాలనిచ్చియు, నెరువునిచ్చియు, సేద్యమునకుం బనికివచ్చియు మనకు పలువిధముల నుపయోగపడు ఆవులు, ఎడ్లు, మేకలు, గొఱ్ఱెలు మొదలగు దీనపశువులను హింసించుటగాని, వానిఁ జంపుటగాని మనకెంతమాత్రమును ధర్మము గాదు. హిందువులనఁగా హింసనుండి దూరముగానుండువారని పెద్దలు చెప్పుచున్నారు. మేకలు, గొఱ్ఱెలు మొదలగు దీనపశువులను మనమే చంపుటకు ప్రారంభించినయెడల ఆవులను జంపఁగూడదని మన మహమ్మదీయ క్రైస్తవ సోదరులకు మనమెట్లు బోధింపఁగలుగుదుము. కావున హిందువులారా! మన యెదుట యే పశువునకుగాని హింసగలుగకుండునట్లు పశురక్షణ మొనరించి మనము పుణ్యాత్ములు గావలయును. దూడకొఱకు పరమేశ్వరుఁడు సృజించిన పాలను దానికి కొంచెమేనియు నియ్యక స్వార్థులమై పాలనంతయు మనకు పుచ్చుకొని యెన్ని లేగలను చంపుచున్నామో యోచింపుఁడు. ఎన్నియోవిధముల మనకు సహాయపడిన తల్లినంటి గోవులను పాలు వట్టిపోయినది కదా యని కటికవారికమ్మి యెంత పాపమునకు నొడిగట్టుకొనుచున్నారమో తలపోయుఁడు. మోయఁజాలని యంత బరువును మోపి యెడ్లను యెంత హింసించుచున్నామో కనుగొనుఁడు. వడిగా బరుగెత్తవలెనని జట్కాబండ్ల గుఱ్ఱములను దయమాలి యెట్లు బాదుచున్నారో చూడుఁడు. ఇవన్నియు మనయెదుట జరుగుచుండఁగా మానవజన్మమెత్తిన మనము వీని నాపుటకుఁ బ్రయత్నింపకయూరకుండినయెడల దేవుడు మెచ్చునా? మనము ప్రాణులమీద దయచూపమేని దేవుఁడు మనమీఁద దయఁజూపునా? చూపఁజాలడు. కాఁబట్టి భ్రాతృవరులారా! పశువుల రక్షింప నన్నివిధములఁ బాటుపడి పరమేశ్వరుని దయకుఁ బాత్రులగుదము. లెండు పనిచేయుఁడు.

## పత్రికాసంపాదకులు మారుట.

ఈ పత్రికకు మ-రా-రా-శ్రీ కే. చెంగల్వరాయ అయ్యర్ బి.ఏ., బి.ఎల్. గారు కొన్ని అసౌకర్యములచేత సంపాదకత్వమును మానుకొనినారు. జీవహింస నివారణ సంఘము వారి ప్రార్థన నంగీకరించి వారి స్థానములో మ-రా-రా-శ్రీ రాయ్‌సాహేబు జి. వెంకటరంగరావు ఎం. ఏ. గారు పత్రికాసంపాదకత్వమును ఒప్పుకొన్నారు. జరిగిన మూడు సంవత్సరముల కాలముగా ఈ పత్రికను విశేష శ్రద్ధవహించి నైపుణ్యముతో జరిపించినందుకు, మ-రా-రా-శ్రీ చెంగల్వరాయ అయ్యర్ గారికి ఈ కమిటివారు కృతజ్ఞతాపూర్వక వందనము లర్పించుచున్నారు.



## వ్యాసబహుమాన పరీక్షలు.

ఈ సంవత్సరమును పూర్వమువలె పోటివేసికొని వ్యాసములను వ్రాయువారికి యస్. పి. సి. ఏ. సంఘమువారిచే బహుమానములు ఈయఁబడును. మైసూరితో సహా చెన్నరాజధానియందు కాలేజీలయందు చదువు విద్యార్థులు "ఈ కాలమందలి బాలురలో జీవకారుణ్యమును అభివృద్ధిచేయు మార్గముల విషయమై కొన్ని యోచనలు" అను అంశమును వ్యాసరూపముగా ఇంగ్లీషుభాషయందును, హైస్కూలులందు చదువు విద్యార్థులు "జంతువులు తమ పిల్లలందుఁ జూపు ప్రేమయును, వాని రక్షణయందుఁ జూపు జాగరూకతయును" అను అంశమునుగుఱించి వ్యాసరూపముగా ఇంగ్లీషుభాషయందును, అరవ, తెలుగు భాషలందును వ్రాసి 1923-వ సంవత్సరము ఫిబ్రవరినెల మొదటితేదిలోపల చెన్నపురి ఎస్. పి. సి. ఏ. సొసైటి గౌరవ కార్యదర్శిగారికి పంపవలెను. ఆలాగున కాలేజీ విద్యార్థులు పంపెడు వ్యాసములలో ఉత్కృష్టమని తీర్మానింపఁబడు వ్యాసమునకు ఒక బంగారుపతకమును, హైస్కూలు విద్యార్థులు పంపెడు ఇంగ్లీషు వ్యాసములలో ఉత్కృష్టమని తీర్మానింపఁబడు వ్యాసమునకు ఒక బంగారుపతకమును, పై హైస్కూలు బాలురు పంపెడు అరవ, తెలుగు వ్యాసములలో ఉత్కృష్టమని తీర్మానింపఁబడు వ్యాసమునకు ఒక వెండిపతకమును బహుమాన మీయఁబడును. ఈ పోటి పరీక్షలనుగూర్చి ఇంక నధికముగాఁ దెలియఁగోరువారు ఈ సంఘపు గౌరవకార్యదర్శిగారికి వ్రాసి తెలిసికొనవచ్చును. ఈ సంఘమువారు పైఁజెప్పిన పోటివ్యాసములను వ్రాయ వారి విద్యార్థులను పురిగొలుపుదురని కాలేజీ హైస్కూలుల అధికారులను పునః వేడుకొనుచున్నారు.

## జీవహింస నివారణ సంఘోపన్యాసములు.

తిరుచినాపల్లియందుండు జీవహింస నివారణ సంఘపు (ఎస్. పి. సి. ఏ.) కమిటివారు చెన్నపురియందుండు ఎస్. పి. సి. ఏ. సంఘపు సూపరింటెండెంటును కొన్ని యుపన్యాసములుచేయుట కక్కడి కాహ్వానించిరి. అట్లే మ-రా-రా-శ్రీ ఎఁ. సి. రంగస్వామి అయ్యంగార్‌గారు తిరుచినాపల్లికి వెళ్లి, అక్కడనుండు పలు పాఠశాలలందును, కళాశాలలందును విద్యార్థులకును, ఇతరులకును 'ప్రాణులందు ప్రేమకలిగియుండవలెను; వానిని హింసింపరాదు' అను విషయములనుగుఱించి ఐదు ఉపన్యాసములు, జరిగిన నవంబరునెలలోఁ బ్రసంగించిరి: వీని భావములను ఎల్లరి మనస్సులందు నాటుకొనునట్లు మాజిక్కు-లేంటరను మూలమున ప్రదర్శించిరి. పై యుపన్యాసములు వినుటకు విద్యార్థులును, అనేకులు పెద్దమనుష్యులును విజయముచేసి ఆనందించిరి. ఈ యుపన్యాసములవలన అచటి బాలురకును, ఇతరులకును జీవకారుణ్య విషయమందు విశేష ఉత్సాహము, అభిరుచియు కలిగినదని వినుటకు ఎంతయు సంతసించుచున్నారము. పై యుపన్యాసములలో నొకటి సెయింట్ జాన్, వెస్ట్రి అను పాఠశాలయందు జరిగినది. ఆ సమయమున తిరుచినాపల్లి జిల్లాకలెక్టరు

మిస్టర్ మాక్వీన్ సభాధ్యక్షులుగా నుండిరి. ఉపన్యాసము ముగియఁగానే ఆంగ్లేయ విద్యార్థులలో నొకఁడు తాను ప్రాణిహింసకై యుంచుకొనియుండిన యొక యాయుధమును ఉపన్యాసకుని చేతికిచ్చి, సద్బుద్ధిని వృద్ధిచేయు నీ యుపన్యాసమును వినినమీఁదట ఇఁక నెప్పుడును ప్రాణిహింసకు సాధకమైన ఈ యాయుధము నుపయోగింపనని చెప్పెను. మఱికొందఱు విద్యార్థులు ఈ యుపన్యాసకునకు విధేయులై తామె వారిపనులను తమ సొంతపనులుగా భావించి చేయఁబూనిరట. మఱికొందఱు వినోద భూత అద్దములోనగు సామానులను తీసికొనిపోయి యతని బసయందుంచిరట. అట్టి సమయము గాఢాంధకారమనియును, అతని బస చాల దూరమనియునుకూడ ఆ బాలురు గమనించలేదట. దీనిచే నా బాలురకు జీవహింస నిరాకరణమందెంత పట్టుదల వృద్ధి పొందియున్నదో మీరే తెలిసికొనుఁడు. తిరుచినాపల్లి జీవహింస నిరాకరణసంఘ గౌరవ కార్యదర్శియైన మ-రా-రా-శ్రీ ఆర్. శ్రీనివాస అయ్యంగార్ బి. ఎ., గారు జీవ సంరక్షణ విషయమైవిశేష పాటుపడుచున్నారు. ఇందుకు మేము మిక్కిలి సంతోషభరితులగుచున్నారము. ఈలాగుననే యితర నగరములందును పెద్దమనుష్యులు జీవహింస నిరాకరణమునకు ప్రయత్నవంతులగుదురని నమ్ముచున్నారము.

**పక్షులను విడిపించినందుకుగాను అపరాధము విధింపఁబడుట.**

హిందూదేశమందలి జునాగాడులో లబ్‌షంకర్ లక్ష్మీదాస్ అని యొకరుండిరి. ఆయన జీవకారుణ్యముకలవారు. అతను పక్షిజాతుల విషయమందు మనుష్యులు క్రూరమును మాని, దయగలిగియుండునటుల చేయవలయునని బొంబాయి ప్రభుత్వమువారికి మనవిచేసినదిగాక, తన కోరికను కొనసాగచేయునటుల అమెరికా దేశపు జీవపోషణసభవారి సాహాయ్యమును సహితము వేడిరి. అందుకుగాను పైఁజెప్పిన అమెరికా సభవారు ఆయనకు పక్షులను గుఱించి కొన్ని విషయములు పంపిరి; అవేమనగా:

"జంతువులయందభిమానముగల ఇరువురు జైనమతస్థులు, పక్షుల వర్తకుని పంజరముందుండి అయిదు చిలుకలను బయటికి ఎగురవిడిచిరి. అందువలన వారిరువురును కారాగృహప్రవేశము పొందినదిగాక, వారు చేసిన కార్యమువల్ల పక్షుల వర్తకునికి సంభవించిన ద్రవ్యనష్టమునకు సహితము బాధ్యపడవలసివచ్చెను. పక్షులను విడిపింపవలయునను కోరికగలవారు వానిని ముందుగా డబ్బిచ్చి కొన్న తరువాతనే విడిపింపవలయునని న్యాయాధిపతి తీర్పుచేసిరి. ఈ వృత్తాంతమును విన్న మన "లబ్‌షంకర్"గారు ఇట్లు తలపోసిరి; "న్యాయస్థలములయొక్క తీర్పులు పక్షివర్తకుల క్రూరవృత్తిని అభివృద్ధి చెందించుచున్నది; దీనివలన జీవకారుణ్యము నశించుచున్నది."

KZm 21, ...
N22.20'4
197953

PRINTED AT THE DIOCESAN PRESS, MADRAS.—A. 2141

## One Made for All

Has God, thou fool, worked solely for thy good,
Thy joy, thy pastime, thy attire, thy food?
Who for thy table feeds the wanton fawn,
For him as kindly spread the flow'ry lawn:
Is it for thee the lark ascends and sings?
Joy tunes his voice, joy elevates his wings:
Is it for thee the linnet pours his throat?
Loves of his own and raptures swell the note.
The bounding steed you pompously bestride
Shares with his lord the pleasure and the pride.
Is thine alone the seed that strews the plain?
The birds of heaven shall vindicate their grain:
Thine the full harvest of the golden year?
Part pays, and justly, the deserving steer:
The hog, that ploughs not, nor obeys thy call,
Lives on the labours of this lord of all.
Know, Nature's children, all divide her care;
The fur that warms a monarch warm'd a bear.
While man exclaims, 'See all things for my use'!
'See man for mine!' replies a pampered goose;
And just as short of reason must he fall,
Who thinks all made for one, not one for all.

ALEXANDER POPE.

# Convictions for the first nine months of 1922

This return is published to inform the public of the nature and extent of acts of cruelty to animals discovered by the Society in the City of Madras.

The following **CONVICTIONS** for cruelty to animals were obtained in Madras during the first nine months of 1922 by the Society's Agents:—

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. Working Horses in an unfit state | | ... | ... | ... | 55 |
| 2. Do. Ponies | do. | ... | ... | ... | 364 |
| 3. Do. Bullocks | do. | ... | ... | ... | 1,103 |
| 4. Do. Buffaloes | do. | ... | ... | ... | ... |
| 5. Do. Mules | do. | ... | ... | ... | ... |
| 6. Cows ill-treated | .. | ... | ... | ... | 1 |
| 7. Calves do. | .. | ... | ... | ... | 44 |
| 8. Pigs do. | .. | ... | ... | ... | 2 |
| 9. Fowls do. | .. | ... | ... | ... | 5 |
| 10. Goading Bulls | .. | ... | ... | ... | ... |
| 11. Overloading | .. | ... | ... | ... | ... |
| 12. Owners causing cruelty | .. | ... | ... | ... | 38 |
| | | | | Total... | 1,612 |

1922-వ సంవత్సరము మొదటి 9 మాసములలో జీవహింసకై చేయబడిన దండనల జాపితా:—

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. పాటుపడుటకు శక్తిలేకుండ బాధపడుచుండు గుఱ్ఱములను బాధించి పనులు చేయించుచుండినందులకై శిక్షింపబడిన నేరములు | | ... | ... | ... | 55 |
| 2. ,, తట్టులను | ,, | ... | ... | ... | 364 |
| 3. ,, ఎద్దులను | ,, | ... | ... | ... | 1,103 |
| 4. ,, పోతులను | ,, | ... | ... | ... | ... |
| 5. ,, కంచరగాడిదలను | ,, | ... | ... | ... | ... |
| 6. గోవులను క్రూరముగా బాధించిన నేరములు | ... | ... | ... | ... | 1 |
| 7. దూడలను ,, | | ... | ... | ... | 44 |
| 8. పందులను ,, | | ... | ... | ... | 2 |
| 9. కోళ్లను ,, | | ... | ... | ... | 5 |
| 10. ఎద్లను ములుకోలతో పొడిచినది | | ... | ... | ... | ... |
| 11. ఎక్కువ బరువును మోపినది | | ... | ... | ... | ... |
| :3. సొంతగాండ్రు చేసిన పైనుదహరింపబడిన నేరములు | | ... | ... | ... | 38 |
| | | | | వెరసి... | 1,612 |

ఈ సంఘమునకు సంబంధించిన కార్యములు, వారువారు ఇష్టపడి యుపకారముగా ఇచ్చు ధనమువలననే జరుపబడుచున్నవి.

The Society is supported only by Voluntary Contributions.